మున్సిపల్ కాన్సిలర్ అన్నవరపు సుబ్బారావుగారు కాంగ్రెస్ సిటీకాంగ్రెస్ కోశాధికారత్వ అయిన కాంగ్రెసేవని వాదిస్తూకాచ్చిన కోశాధికారత్వం రాజీనామా యిప్పుడేమంటారో?

చెరువువీధి అలకి

చెరువువీధి అలిగినట్టు చలపతిరావు నైరోబీనుండి వింటేనుకాపోతే మేము రాజీనామాస్తామని ఆయనుయుకాన్సిలర్లు అంధ్రి కాంగ్రెసుకు, మద్దతుకు ముప్పు తిప్పి వార్నింగిచ్చారట.

ఎక్కడిక్కడ పొగిల్యం కోల్పోయేరున్న కాని తమకేమీ చేయబోతున్నారని అనుకోవడం పొరపాటుగా యింకేమిటి? వార్ని కార్నీమోద వార్ని పిలబడకిలిగేకదా యిక్కడుకు తోడ్పడటంగూర్చి నోరాచ!

శ్రీ బాలరాజు హేమహర్షి

పిరు 11 వేద మధ్యాహ్నంబండిలో హైలేరి స్వగ్రామమువెళ్లిరి. (నుభ కేటిబల్లి, కయూనరసపూర్-పశ్చిమగోదావరిజిల్లా) ఈ రోజులు స్వగ్రామములోవుంటానన్నీరక్షత విశాఖపట్నం అక్కడనుండి ఢిల్లీవెళ్లి తిరుగా కెల్లారు వస్తానని కార్లోటప్పుడు చెప్పిరి.

కొన్ని సలహాలు

బంగారుకొండ దొరికిందిగాని దాన్ని భవ్యంగావినియోగ పెట్టుకోలేకపోయినాము. తిరుగా మీరు వచ్చినతర్వాత కొన్ని సలహాలు పాటించవల సినదిగా పారిని కొందరుకోరగా వారుకూడా అంగీకరించిరి.

చిన్న చిన్న వ్యాధుల విషయంకదలి, పెద్ద వాధులు అనగా కుష్ఠువు, క్షయ, పోదకాలు, ఉబ్బసం, పక్షవాతం, రక్తపుపోటు, యీలాటి ముఖ్యవ్యాధులకుమాత్రం చికిత్స చేయించడం (డాక్టర్ల ద్వారా), దీనానికి ఒకవిధమగు కోసు లమమాత్రమే చూడడం, అవగా సోమవారం-క్షయ, మంగళవారం-కుష్ఠువు, యీ విధంగా వేసినయెడల చాలాబాగుండును. అదిగాక ఒక కమిటీవేర్పడి వారికిక్కడయ్యేఖర్చులన్ని మనమే భరించడంమంచిది. మొన్నటి తర్వాతం ముగురు రెండుంకులచాళా అవేతిరిగిబ్బు వచ్చే నట్లు చెబుతున్నది.

వేదవారికి ఊకదొంగించుటలని మాగుంట కోటారెడ్డిగారు మహర్షిగారికి రు 100 లు కుమార్పించిరి.

మహర్షిగారి తనకు సమ్మతించినతర్వాత రు 2000 లు శ్రీ కస్తూరిదేవి విద్యాలయమునకు ఇచ్చున్నట్లు వార్తానంచేసి ఒక పెద్దమనిషిదగ్గర పిపాటుచేసినాడుకూడా. విద్యాలయమునకు ఎంతో సహాయం చేయువలయుననే కుతూహలం కూడామహర్షిగారు కెల్లడించుట సంతోషకరం. ఇతర చోట్లనెద్ద మొత్తాలను అచ్చట స్థానిక సంస్థలకు యిప్పించిచారటకూడా.

\+ + +

మహర్షిగారివృత్తరం

కెల్లారు పౌరులకు కృతజ్ఞతను తెలుపుచు.

కీరాపేగారికి శుభాకాంక్షలను అందజేయడం యీ పత్రిక ప్రత్యేకత.

సుబ్బారావుగారు

మున్సిపల్ కాన్సిలర్ అన్నవరపు సుబ్బారావుగారు కాంగ్రెస్ సిటీకాంగ్రెస్ కోశాధికారత్వ అయిన కాంగ్రెసేవని వాదిస్తూకాచ్చిన కోశాధికారత్వం రాజీనామా యిప్పుడేమంటారో?

చెరువువీధి అలక!

చెరువువీధి అలిగినట్టు చలపతిరావు నైరోబీనుండి వింటేనుకాపోతే మేము రాజీనామాస్తామని ఆయనుయుకాన్సిలర్లు అంధ్రి కాంగ్రెసుకు, మద్దతుకు ముప్పు తిప్పి వార్నింగిచ్చారట.

ఎక్కడిక్కడ పొగిల్యం కోల్పోయేరున్న కాని తమకేమీ చేయబోతున్నారని అనుకోవడం పొరపాటుగా యింకేమిటి? వార్ని కార్నీమోద వార్ని పిలబడకిలిగేకదా యిక

తెల్లబొల్లి

"తెల్లతుర్యం" వేసు చూర్ణం ఒక గురిగింజ ఎత్తు తినమునకు ఒకపూటవంతున 11 రోజులు మోగించియిచ్చేది. పౌష్టధసేవనంలో తీవ్రంగా జ్వరం వస్తుందట. మజ్జిక ఎక్కువగా వాడ వలెను- పథ్యం-మజ్జిక, ఉసిరికచ్చడి, అల్లం పచ్చడి, వీరకాయ, గింజతీసిన కోవకాయ, పలిచారు వాడవచ్చును.

ఈ ఔషధి తిరుపతిలో పాపకాంతర్ధ వున్నదట- దీనిఅకు తుల్యమని బటారుకూటం మూరి వుందును-

గుండె జబ్బు

రెండ్రుజాలుకాకుచూర్ణం 5 గురిగింజల ఎత్తు దినంలకి 2 పర్యాయములు సేవించవలెను. మిరియాలచారు తప్పక వాడవలెను.

\+ + +

కూలేదుకొయ్యబెట్టచూర్ణం 1 తులం, వయూరశిఖిచూర్ణం 1 తులం, కండూతిలి 8 పాట్లాలు చేసి, దినమునకు రెండుపర్యాయముల చందున 4 దినములు తీసుకోవలెను. ఈ విధంగా 21 దినములు సేవించిన వ్యాధిరోగం పరిహరించును.

మలేరియా

చిల్లగింజను శేతిలోవుంచి పెసలమోద కొయించి చూర్ణంచేసి ఒక గురిగింజలో మోదర కంతు చూర్ణాన్ని 3 నుండి 9 రోజులు యిస్తే అద్భుతముగ గుణమిచ్చును.

కంటివ్యాధులు

కాడికాయలోనిగింజయొక్క పప్పును చనుబాలతో అరగదీసి కంటిలోవేస్తే సమస్త కంటి వ్యాధులు నశించును.

(సశేషం)

ముఖ్యవార్తలు

స్వామీజీ తపస్సు

అంగర్రాష్ట్ర పాధవకు స్వామీ సీతారాం తిరుపతి వెంకటేశ్వరుని పాన్నిధ్యాన ఆదుర డాంతి నిరశనదీక్ష ప్రారంభించారాము వెంట 15 రోజుల తపస్సుకైనా పెంచి యిశ్వరుడా తిరుపతి వెంకటరమణుని ధర్మ్యభీష్టములు ఆంధ్రరాష్ట్ర మున ఈ ఆత్మవిశ్వాసంతో స్వామీజీ తపస్సు ప్రారంభించినా, రాష్ట్రం యిశ్వరులసంది ఫిల్లీ పెద్దలకి పెద్దకీకదా? ఇంకమా యీతపస్సు ఆ పెద్దల బుద్ధి మార్పించేందుకేవన్నమాట!

* * *

తీ-తే-రా - ఆర్-అరారా?

సెప్టెంబరు రాజీనామా ఒత్తుస్యకుల్ల దోర్ప డిన విషయం పరిస్థితినిగుంచి ఆలోచించుటకు గాను సెప్టెంబర్ 8 వ తేదీన మాస్కోలో అఖిలభారత కాంగ్రెస్ సంఘం సమావేశమవుతుం దట.

తీ-తే-రా - ఆర్-అరారా... అన్నవిషయంలో దైవజ్ఞులేగాని హిందీకోయ్యలు కాదుకదా! ముస్లింలకు కల్లక్రింద్రులు లేరంగా కనపడే హిందీ పాంప్రదాయంప్రకారం టాండకాక అని యిష్టకామ్యార్థసిద్ధిమనం సిద్ధింపజేసే మంత్ర మునే నమ్మకంతో కాలోలు కావాలని ఎవిమిటో దేవీ నిర్ణయించారు.

* * *

సోవియట్ సుడిగుండంలోకి?

సెప్టెంబరు పరిశుత్వాన్ని బలపరచటమా లేదా అనే విషయమై అభిప్రాయ భేదాలు వచ్చి, భారత కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలిందట! దాంగేను పార్టీనుండి వెలివేశారట సూడ! ఇంతకూ దాంగే దుక్కడున్నాడనీ? ఇండియాలోనే వున్నాడా అని చందేహం.

కొమింక్ ఫారంనుంచి దాంగే పాల సీని బలపరుస్తూ ఉత్తరం వుత్తరాలు రాసే అయిందట! ఇకనుండి సెప్టెంబరు పరిశుత్వాన్ని బలపరచేవారు సోమలిస్టులు, ప్రజాపార్టీవారే గాని, సోవియట్ దుర్మార్గాలను సూడాను. మీరు బలపరచటం, సెప్టెంబరుకు ముక్కు లిగించి, సోవియట్ నుడిగుండంలోకి లాక్కు పోవటానికేనటండోయ్!

* * *

కొసమెరుపులు

ముద్రాను కాపురభి 'పిడోక్-అనుమోదనం' కపు 20 వేది ప్రారంభం కాబోతున్నది. ఫిల్లీ పార్లమెంటు పూర్తి కాలం జరుగుతున్నది. నిల్వలోవున్న హిందోళోడి విల్లులాంటివి యీ సమావేశంలో చట్టాలవుతాయట.

పిట్టా-పిట్టా పోరు పిల్లి తీర్చింది

(మొదటిపేజీ కొరవ)

వార్ని ఇలా అందరినీ మెప్పించినట్లే మెరిపించి పిట్టపోరు పిట్టపోరూ పిల్లితీర్చినట్లు అధ్యక్షపద విని ఆర్. యస్. యస్. (అతివాద హిందూ మహాసభ అవసరమ్) కార్యదర్శిపదవిని కాకు రేపు కాజేశారు.

దాంతో కైపుగడిది జాతీయవాదులందరికీ, కేంద్రప్రభుత్వాన్ని నేప్పుగాదిద్దుతూ కేంద్రాభిమం లో పడ్డారు వారంతా.

కమ్యూనిస్టు కార్యదర్శిమాత్రం ప్లానుప్రకారం "ఆగస్టు 15 వ్యతిరేక కరపత్రాలు"నూర పంచేశారట. అయ్యన్న పిండటానికి భూమకం లున్నారట జాతీయవాది విద్యార్థులందరూ నూడా!

పొదిలి సభ: 3-వ పేజీ తరువాయి

కోర్తికనుమ ప్రాజెక్టు ప్రాధాన్యం

చేసింది ప్రభుత్వం. కర్నాటకాంధ్రాలన్ని మార్పులు చేశారట. కాని కృష్ణ నీరు, కృష్ణ నదీ తీరాన వున్న ప్రాంతాలకుగాకుండా ఉత్తర ప్రాంతాలకు పోనివ్వటం నిరసించవలసినది. అంతకన్నా కోర్తికనుమ వద్ద కొండలను తొలచి, కాలువల ద్వారా ఆ కృష్ణ నీటిని ప్రవహింపచేస్తే నెల్లూరు జిల్లాలోని మెట్ట తాలూకాలు, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని మెట్ట తాలూకాలుగూడా మాగాణీ సాగయి, ఈ ప్రాంతం సుభిక్షమవుతుంది. మాయీ ప్రధాన అవసరం తీరగా మిగిలివుండే నీటిని మాత్రమే ఉత్తర ప్రాంతాలకు తరలించుట ధర్మం" అని హెచ్చరించారు.

జిల్లాలోని వెనుకబడివున్న తాలూకాల ఆర్థికాభివృద్ధిని గురించి మాట్లాడుతూ ఈ తాలూకాలకు ప్రత్యేకం ఒక ఇంజనీరింగ్ డివిజన్ ఏర్పాటుచేసి మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తు చురుకుగా కొనసాగించాలనియూ, కొన్ని చెరువుల మరమ్మతుకవసరాలను వివరాలలో జరుగుతున్న ధన దుర్వినియోగమును అరికట్టాలనియూ, ఈ ప్రాంతాలకు ఒక థర్మల్ స్టేషన్ నిర్మించి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనియూ సూచించారు. మరియూ నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని పరిపర తాలూకాలన్నింటినిగలిపి ఒక జిల్లాగా చేసి, ఆజిల్లాను రాయలసీమ జిల్లాగా ప్రకటించి, రాయలసీమ ఆర్థికాభివృద్ధి సహాయము లభింపజేయాలనికూడ సూచించారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసంలో, ఈ వెనుకబడిన తాలూకా ప్రజలలో ప్రభవిల్లుతూన్న చైతన్యానికి, నూతనోత్సాహానికి సంతోషం వెలిబుచ్చారు. మరియూ ఆర్థికాభివృద్ధికి జరుగు కృషియంతా రాజకీయములకు అతీతమైవుంటే, సాధించదగనిదంటూ వుండదని పలికారు. దర్శి, పొదిలె, కనిగిరి తాలూకాలలో వృద్ధియగుచున్న హైస్కూల్ విద్యకు అభినందించారు.

వెనకటి దుస్థితికి బాధ్యత జమీందార్లదే.

ఈ తాలూకాల ఆర్థిక దుస్థితికి ఇంతకాలం నిరంకుశంగా నడచిన జమీందారీ విధానం కూడ ఒక ప్రధాన కారణమని, ఇప్పుడా జమీందారీ పద్ధతి తొలగిపోయిన పిమ్మట గత ఒక్క సంవత్సరంలోనే 64 చెరువులు మరమ్మతు చేయటానికి 15 లక్షల రూపాయలు ప్రభుత్వం వ్యయపరచిందనియూ, ఈ యేడు 18 లేక 19 లక్షల రూపాయలు, చెరువుల [illegible] ఖర్చుచేయగలదనియూ చెప్పారు. ఈ విధంగానే ప్రభుత్వం విద్య, వైద్యాభివృద్ధికిగూడ పాటుపడుతున్నది. అయితే అన్ని పనులు ఒక్క క్షణంలో జరగాలంటే సాధ్యంగానిపని, ఒకే క్షణంలో రైల్వే బుకింగ్ ఆఫీసులో అందరు ప్రయాణీకులకు టిక్కెట్లు ఎలా లభ్యంకావో, అదేవిధంగా అన్ని అభివృద్ధి ప్రణాళికలు ఒక్కుమ్మడిగా, ఒకేసమయంలో అమలు జరుపలేము. దానికి చాలా డబ్బు కావలసియుంటుంది అంతడబ్బు లేని కారణంగా ముందు వెనుకలుగా ఒక్కొక్క ప్రణాళిక తయారై అమలు జరుగుతుంది. కాబట్టి ప్రజలు ఓపిక వహించ దగునే గాని, తమ కోర్కెలన్ని యీడేర్చలేదని కినుకబూనరాదని సూచించారు.

మాకన్నా మీరే మెరుగు!

సభను ప్రారంభిస్తూ శ్రీ నీలం సంజీవరెడ్డి గారు రాయలసీమ జిల్లాలకన్నా యీ తాలూకాలు మెరుగనిపిస్తున్నది. అంటూ ముందు "రాయలసీమాభివృద్ధి" జరగవలసిన ఆవశ్యకతను వర్ణించారు. మనకు స్కీములు లక్కువగావు. కాని కాగితాలతో కడుపునిండుతుందా? అట్లయితే నూరు సంవత్సరాల వరకు అమలు జరుపుటకు తగినన్ని స్కీములు కాగితాలపై తయారై వున్నాయి.

మీకు దారిద్ర్యం అగుపించకపోయినా అగుపించుతున్నది. మాకు అది అపురూపం. మా కేంద్ర స్వరాజ్యానుభవం చూస్తే స్వరాజ్యం యెందుకు వచ్చిందా అనిపించినంత మాత్రాన స్వరాజ్యం వద్దంటామా? స్వరాజ్యాన్ని సురాజ్యంగా మార్చుకోవాల. ప్లాను ప్రకారం మన అభివృద్ధి ప్రణాళికలను అమలు జరుపుకోవాల. అంతేగానీ ఒత్తిడి తెచ్చినా పని జరగలేదని ఆగ్రహానికి లోనవ్వరాదు అన్నారు.

పిమ్మట నవయుగ కవిచక్రవర్తి శ్రీ జాషువా గారి "కృష్ణా ధ్వాంజలి" అను కోర్తికనుమ ప్రాజెక్టు పద్యకావ్యమును శ్రీ వెంకటరెడ్డి గారు చదివారు. ఆపైన చినారికట్ల శేవిరెడ్డి, శ్రీరాములు రెడ్డిగారి పద్యాలను తమపద్యాలను కూడ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి గారు చదివారు.

బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షోపన్యాసానంతరం కోర్తికనుమ ప్రాజెక్టు తీర్మానాన్ని మాలకొండారెడ్డిగారు ప్రతిపాదించగా యక్కల రామయ్య, వారణాసి కృష్ణమూర్తి గారలు బలపరచారు.

భక్తవత్సలం వుపన్యాసం

[3 వ పేజీకొరవ]

సోడియమ్ అయొడైన్ను పెదజల్లితే వాన కురుస్తుంది. ఈ విషయమై మన శాస్త్రజ్ఞులు యింకా పరిశోధనలు జరుపుతూ శిక్షణపొందుతున్నారు. మన యీ "వానదేముడు" యింకో మూడు మాసాలకు మనదేశం వస్తాడు. అప్పుడు ప్రయత్నం చేసిచూడాల. కాని దీనివల్ల కోరుకున్న ఫలం కోరుకున్న చోట వర్షం కురియడం లేదట. గురితప్పుతున్నదట. పరిశోధనలు సమగ్రంగా జరిగితే వానదేముని వాకిలిముందే కట్టేసుకోవచ్చు నన్నారు.

అసలు విషయమైన కోర్తికనుమ ప్రాజెక్టును గురించి మాట్లాడుతూ మద్రాసు వాటాక్రింద వచ్చే కృష్ణ నీటిలో కోర్తికనుమ ప్రాజెక్టుకంతు పోనూ మిగిలిన నీటినే కృష్ణా - పెన్నారు ప్రాజెక్టుద్వారా, ఉత్తర ప్రాంతాలకు పోనివ్వాలనిఅంటున్నారు. అది అడుగదగినకోర్కెయే. కాని యింతవరకూ పంచవర్ష ప్రణాళికలో ప్రాజెక్టు స్కీములంతా చేర్చబడలేదు. స్కీములోని మొదటిభాగంమాత్రమే ముందు ప్రారంభిస్తాము. ద్వితీయమునట్టుగూడ పూర్తి అయినప్పటికి కృష్ణనీరుఅంతా ఉత్తర ప్రాంతాలకు తరలింపటం మాత్రం జరగదని హామీయివ్వగలను. కాబట్టి మీరు ఆందోళన చెందపనిలేదు" అన్నారు.

వెంకటగిరిహాల్

(ఆంధ్రబ్యాంకి ప్రక్కన)

ట్రంకురోడ్డు నెల్లూరు.

★

భారత స్వాతంత్ర్యోత్సవ సంతోష సమయములో మా ఖాతాదారులకు అభిమానులకు

శుభాకాంక్షలు

అందజేస్తున్నాం

★ ★ ★

నేతలో నవ్యత, ప్రింటులో నాణ్యత, సిల్కులు శ్రేష్ఠతరములయిన వివిధ రకాల చీరెలు యిప్పుడే వచ్చాయి!

ఒక్కసారి దర్శించండి!!

—: ముఖ్య గమనిక :—

మా అంగడి మునుపటి కోటాలో గాక, ఎదురుగావుండు పెద్దభవనంలోకి మార్చి వున్నాము. మా ఖాతాదారు లందరు యీ మార్పును ముఖ్యముగా గమనించగోరుతాను.



పెండ్లిండ్లకు

మావద్ద వివిధ రకముల వస్త్రములు సరసమైన ధరలలో వచ్చియున్నవి

★ ★ ఒక్కతూరి దయచేయుండి.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 86 of 51

తిరుమూరు వరసయ్య గోప్తూరు —వాది.

నెల్లూరు వరసయ్య యిందుకూరుపల్లె ఫాతెంలో కోప్తూరు ... —ప్రతివాది.

ప్రాంసరినోటు పైగిరాంబాపత్తు బాకీకి వాది ప్రతివాదిమీద దావాచేసినందుకు S. S. నోటీసుకు 12-9-51 తేదికి వాయిదాకేయబడ్డారు వాయిదాకోర్టు 10 గం॥కు ప్రతివాది కోర్టుకు హాజరయి ఆక్షేపణ తెలుపుకొనని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయబడును.

—యం. వెంకటనారాయణయ్య, వాదిప్లీడరు.

గొప్ప సంగీతకచ్చేరి

బందరు టౌను హాలులో

25-9-51 తేది సా॥ 6 గం॥కు శనివారం

పి. వి. సుబ్బలక్ష్మి

(నెల్లూరు యింపీరియల్ బ్యాంకి ఏజెంటు [illegible] గారి కుమార్తె)

పాడ్డేదారి

అధ్యక్షత

[illegible]

[illegible] గారి

అధ్యక్షతన జరుగును.

ఎల్లరు విచ్చేయ ప్రార్థన

—[illegible]



డోంగ్రేగ్

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు
పుష్టియును బలమును
ఆరోగ్యము నిచ్చును.

సిద్ధమకరధ్వజము

(ఔషధరాజము)

* * *

దీనిని సేవించినయెడల అగ్నిమాంద్యము, పరిణామశూల, క్షయ, అన్ని విధములైన జ్వరములు, కంఠవ్యాధులు, అండవృద్ధి, పీహకాలం, పాడీపరిణామ (వారిమరుపు), గుదవ్యాధి, భగందరము, సమస్త ధాతి వ్యాధులు నశించును.

మంచి జ్వరదీప్తినిచ్చును. వీర్యవృద్ధినికలిగించుటలో అసమానమైనది. మూసలితనంబాపును. జ్ఞాపకశక్తినికలిగించును. సమస్తవ్యాధులను నశింపజేయును రా కొ మ థం.

ఎక్కువ పథ్యనులేదు. ఎక్కువ వివరములు కుందుతో పంపబడును.

వారందినవములకు ఔషధం ముందు రు 10 లు అగును. వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

ర క్తపుపోటు — పక్షవాతము మూర్ఛరోగ వ్యాధులకు థారా మెందశైన ములికార స్వేమణ చికిత్సచేయబడును.

—: వివరములకు :—

డా॥ జె. నారాయణయ్య, L. I. .M

ఏ ఇండియా ఫార్మస్యూటికల్స్,
(ఎదర్న మెంటు బిల్డింగ్స్)
నెం 165 ఏ, తిరువాణావారిపిధి—మెల్లారు.

జీవాంజన్



JEEVANJAN LABORATORIES LTD.

SOLE AGENTS
K. K. PILLAI & CO.

పెండ్లి

1951 సంవత్సరం ఆగస్టు నెల తే 25 వ పా॥ 5 గంటల వరకు పెళ్లారుటువుల లో ఆపకేటివ్ స్టోర్సు బిల్డింగ్సులో ఎస్టేట్ల బిల్లుల ద్వారా 1-9-51 వేదుండి ఒక బండికు టాక్సిన్ చార్జీలు చేయుటకు పెండ్లి తీసుకొనబడును. పెండ్లి విందులు చార్జీలు అసీనుగా కొనుక కొనవచ్చును. పెండ్లిపత్రము అనగా 1-0-0 చార్జీలు అసీనుగా కొనబడును.

ఆదారిత } సి. కృష్ణమాచారి,
పెద్దలు } పెళ్లిడెంటు పెళ్లారుటువును
ఆపకేటివ్ స్టోర్సు.

నెల్లూరు డీ॥ మొ॥ కోర్టులో

O. S. No. 119 of 1947

కొనకెళ్లి సుబ్బయ్య పా॥ కడపటువుల —వాది.

1. కలికెళ్లి వంగేసు కొమార్డు సుబ్బయ్య 2. మంగల కోటపాడు వెంకటేసు పా॥ 1. మల కేపట్నం 2. గోటుపాడు తాలూకా కిద్దవట్టం ... —ప్రతివాదులు

ఈ నెలబువాది ప్రతివాదులపైన వాంది డిక్రీనిబట్టి అమలుజరిపియుచ్చాడు 20-8-51 వ వాయిదా ఆక్షేపణ యేస్తివాపున్నయెడల వాయిదాకోసం కోర్టువారితో మునిదేసంకో కలయును. —కె. లక్ష్మీనరసయ్య, వాది ప్లీడర్.

కనిగిరి డీ॥ మొ॥ కోర్టులో

S. C. 68 of 1949 E.P. 136 of 51

కొండేటి శేషాచలయ్య —వాది.

రాయసూతుల పెదవెంకటిగాడు —ప్రతివాది.

ఈ నెలబు వాది ఆస్తిఅస్తిని యాలముగోరి యూ లను గాగితేమలం దాఖలుచేసినందున్ను నోటీసువిమి తము 29-8-51 వాయిదాకే యుచ్చాము. వీకుల ఆక్షేపణలను తెల్పుకొన వలెను. లేనియెడల మీఫరోక్షనందు విచారించి తీర్మానించబడును. —సి. కిష్ణానాయుడు, వాదిప్లీడరు.

IN THE COURT OF THE SUBORDINATE JUDGE, NELLORE.

I. P. No. 5 of 1951.

1. Itha Subbarayudu & Co, 2. Peritala Kanakamma, Peteli Guraviah & Co.

—Petitioner - Creditor.

1. Marisetti Venkataseshiah, 2. Marisetti Venkataramaniah, 3. Marisetti Subhramanyam, 4. Marisetti Kotiah

—Respondents - Debtors.

5. Namburi Ranga Rao —Alience

పైపాలకులలో పిటీషనర్లు (క్రెడిటర్లు) దెబ్బ ప్లీడరు 1,2,3,4 కపాండెంట్లును ఇకసార్ పింట్లుగా అర్జీదాకేలు చేయుమని పిటీషన్ దాఖలుచేయుము 5 వ కపాండెంటును alience ని చేసా పార్టీగాచేర్చినారు. 3 వ కపాండెంటు గాలి, కాసరం రామారావు గారిద్వారా వకాల్తా దాఖలుచేసినారు, 1,2, 4,5 కపాండెంట్లు వోటీసులు జారీచేయుటకు వుపేక్షచేయుచున్నందున, యీ కేసులో పబ్లికేషన్ ద్వారా వారికి నోటీసు యివ్వ మని కోర్టువారు Sub-service వుత్తరువు చేసినారు 21-9-51 తేదినాటికి వాయిదా వున్నది, అనాటికి 1,2,3,4 ప్రతివాదులు ఆడియ బల్ బదీగాడి - రిజర్వుగా వాజురుకావియెడల వారిని ఎక్స్‌పార్టీచేసి పిటీషన్ తీర్మానించ బడువని తెలుకొనియుండ ప్రార్థన.

—మండ. సీతాపతిరావు-బి॥ అవ్వకేలు.

నక్షత్రఫలితాలు

ఆగష్టు 17 మొదలు 23 తేది వరకు

గ్రహస్థితి

సూర్యుడు-కర్కాటకం. రవి, బుధ, శుక్ర, కేతువులు-సింహం; కుజ-వ్యయ రాహువు-ధనం, గురుడు-మీనం; చంద్రుడు-కుంభం-మీనం కేమద్రు.

మేషం (అశ్వని, భరణి, కృత్తిక 1 పా): ఈవారంలో తిరిగి మీకు ఉద్యోగ వ్యాపారాదులలో అనుకూలమైనమార్పులు జరుగుటకు అవకాశాలు లభిస్తాయి. ఇందుకు తగిన బుద్ధి సహకలత, అవసరమయిన సహాయమూ, ధనలాభమూ కూడా సమకూర్చబడ్డవి వుండగలవు. ఉత్సాహ కారణమూలేని యువ్వప్పటికిన్ని పొళ్యమంతగాలేక విశ్రాంతి వొందుదామనే వాంఛ కలుగుకొండి. స్వేచ్ఛ్యోగ వ్యాపారంలో ఈవారం దూకుడుగా వెళ్లడం అంతగా లాభదాయకముగాదు. పర్యవసానం లాభకరము. మానవ ప్రయత్నములు కొంతవరకు కొనసాగలవు. కుటుంబపరిస్థితులు చికాకును కలిగించగలవు. 17 ఉదయం, 19-20 మిత్రుల కలవో సంప్రదింపులు: 17 మధ్యాహ్నము 21 అపాహ్యము, కోపము హెచ్చు.

వృషభం (కృత్తిక 2.3.4 పా రోహిణి, మృగశిర 1.2 పా): ఎంతగా స్థిరప్రయత్నబుద్ధిని కలిగియుండి కార్యక్రమములందు ప్రవర్తించ వలెనని అభిలాష యువ్వప్పటికిన్ని సిద్ధించే అవకాశములు కనుపించుటలేదు. ఆరోగ్యము కూడా పంశ్చిష్టికరంగా యుండదు; కాని కార్యక్రమములను కొనసాగించు కొనుటలో అంతరాయము వదు. స్వేచ్ఛ్యోగ వ్యాపారంలో బాధనుకొన్నను నష్టము ఎక్కువగా యుండలుంది. ఎప్పటికప్పటినను నివృత్తిపూర్వమైన సమాధానములు అందుతెవి. సాధ్యమయినంతవరకు ఇతరుల వ్యవహారములలో కోర్యమును కలిగించుకొనడము మాని, మీతనంగా కోర్టు కేసులలో వ్యవహారములను తిలపెట్టుటగాని విరమించండి. ఉద్యోగ వ్యాపారములందు మాటాలాలు పరిస్థితులకు భంగము కలుగదు. 18-19 తేదీలలో అకస్మా ద్రవ్యలాభము. మాతి సోచ్ఛాహము.

మిథునం (మృగశిర 3.4 పా ఆర్ద్ర, పునర్వసు 1.2.3 పా): తలపెట్టుంచిన కార్యములను ప్రారంభించి మేము పరిస్థితులను పంపొందించాలనే తలంపులతో సంటారు. అనిశ్చిత మానసముతో ఆరంభ సూరత్వమును తెలియజేస్తారు. అయినను, వుద్యోగ వ్యాపారములందు పాధించవిషయాలు, ఇతరులకు ఆశ్చర్యకరంగాను, మీకు అకస్మాత్కారణంగాను వుంటవి. రసాయనిక శాస్త్ర పరిశోధకులైనవారు స్వీకరణని పుత్రోగాములు కాకపోయినప్పటికిన్ని చంద్రిష్టికరమగు మార్గములలో ప్రశంసించ బడుతారు. ప్రభుత్వాధికారములు మెండుగా యుంటవి. స్వేచ్ఛ్యోగ వ్యాపారంలో అవకాశములను తక్కువగా చూడకొనకొడదు. పర్యవసానం లాభదాయకంగాను. కృషంలో వివాదములు చెలరేగుటావకాశము కలదు. 18-20 మూడవయాత్ర్యములు

కర్కాటకం (పునర్వసు 4 పా పుష్యమి, ఆశ్లేష): ధైర్యము, సాహసము, ప్రస్తుత కాలములో మీకవసరమయుంటవి. ఆత్మబలమునకు మించిన ఆశయములు, ఆకాంక్షలు కలిగియుండుట వలన మీరు ఆశించిన ఫలితములు లభించకపోవచ్చును. ఆత్మీయులతో సంభాషణలలో మీ అభిప్రాయములను నిర్మొహమాటంగా వెలిబుచ్చుట మంచిది కాదు. ఆరోగ్యము సామాన్యంగా యుంటుంది. 17-18-19 అదృష్ట దినములు. 20-21 పండితులతో గోష్ఠి; విశేష కాలక్షేపం.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.) ఈ చ్ఛా వా కారణములేన్నియున్నను, డబ్బు విషయంలో యిబ్బందులు పడవలసిరావడం తప్పనిసరియవుతుంది. సమయానికి రాకలసిన డబ్బుకూడా రాకపోవడంయుంటుంది. సంఘములో పార్టీలలోయేర్పడి. కొంతవరకు పరిస్థితులు మీకు వ్యతిరేకమవుతవి. ఇందుమీరు పరిష్కారములకోసం విశ్వప్రయత్నంకూడా ఇతరులమీద కాధ్యతనువైచి తప్పుకొనియుండడంవల్ల రాశుల కొద్దిరోజులలో అనుకూలమైన మార్పులనుపొంద శక్యమగును. ఉద్యోగ వ్యాపారములందు మీకు తెలియకుండా నష్టపరచుపంశ్చిమకులవారు కొందరుంటారు. కోర్టు కచ్చేరి వ్యవహారములలో జయములభిస్తుంది. ధనాగమం పెరిగేందుకు చేసే మాతనయత్నాలు కంటుకేగాపోయినా మున్ముందు లాభప్రదమవుతవి. తోడుంటడగా యుంటూ, మంచి ఉచ్ఛాసాహసోత్సాహాలు మితుర్విలతో పరిచయమవుతుంది. 17-20 లలో ఉచ్ఛాసాకర సమాచారములనందింటారు.

కన్య (ఉత్తర 2.3.4 పా. హస్త, చిత్త 1-2 పా) కొంతకాలంగా గోచారం శుభయోగమున్నది కొంతకాలంవరకు వివిధంగాను అశేష విధాలుగా యిబ్బందులను లోనుగా బలపిస్తుంది. ఉద్యోగ వ్యాపారములందు మీరు ఆశించిన లాభాలు రాకపోవడం, వస్తు మున్ను పొందవలసియున్న ప్పటికిన్ని వాయిదా క్షేపంచేయడం పరిస్థితిలో చాలా అవసరం. కుటుంబములో ఆనారోగ్యంయుండుంది. ఇత

—కొరకు 11 కాలమ్‌లో

ధరవరలు

ఆగష్టు

17-18 కొన్నటి ధరలలోనే మంచిరకాలు సన్నరకాలు పెట్టుకొని సాలు ధరలతో హెచ్చు తిక్కలు గోచరించును.

20 అస్థిమితముగానుండును.

21 క్రమముగా పెరుగుదలను సూచించును.

22 ప్రారంభంలో యుత్సాహంగా యుండి వెనకకు మందకొడిగును (స్వల్పహెచ్చు)

23 ప్రారంభంలో కొద్ది తిరోగతి మాదు కంటులవరకు మందకొడి, పిమ్మట తిరిగి కొద్దిగాయుండును.

★ నక్షత్ర ఫలితాలు ★

[పదవ పేజీ తరువాయి]

ములలో మీకున్న విజ్ఞానమాత్రం చెప్పుకోదగదు. చెప్పదలచుకున్నది పూర్తిగా చెప్పలేకపోయినను ఎక్కువ ఇబ్బందిమాత్రం పడవలసి రాదు. బాహ్యపరిస్థితుల గాఢంగా గోచరిస్తవి. శివునిగూర్చి జపతపాదులు చేయుటవల్ల కొంతవరకు మనశ్శాంతిని పొందగలుగుతారు. ఈ వారంలో కాకపోయినను సాధన చలనములకు ప్రయత్నములుమాత్రము జరుగును. ఇందువల్ల ముమ్మందు మంచి ఫలితాలను పొందగలుగుతారు. 17.19 స్వల్ప వెంకట్రావులో ధనలాభము.

తులా (చిత్త 3.4 పా, స్వాతి, విశాఖ 1.2.3 పా.) యుక్తి ప్రయుక్తులతో కార్యములను సానుకూలం చేసుకోనుటలో ఎక్కువ లాభముంటుంది. ఏపనైనను రేపు అని వాయిదా వేసుకున్న ఫలించవచ్చు; ఫలించకపోవచ్చు; అను విషయం [illegible] తస్తుంది. ఉద్యోగ వ్యాపారాదులయందు అభ్యుదయకాలములు బహుళంగా కలవు. ఇతరుల సహాయమును గాక, మీ అంతట మీరు తలపెట్టిన కార్యములందు ఫలమునందగోరితే దిగ్విజయము [illegible] కాకపోవచ్చునుకూడా. ఆరోగ్యమును కాపాడుకొనుటలో ఎక్కువ జాగ్రత్త వహించవలసియుంటుంది. ఇంతవరకు వ్యతిరేకమును జూపుచున్న వారు హైతము మీకు లోబడియుండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. శ్రమకాలంలో లాభమును పొందుటకు అనుకూలమయ్యే ధనార్జనాయత్నాలు ఈ వారాంత్యంలో ప్రారంభమవుతవి. 19 ప్రయాస; ఫలప్రాప్తి:

వృశ్చికం (విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ.) ఉద్యోగ వ్యాపారములందు ప్రయత్నపూర్వకంగా అభ్యుదయమునుపొందే అవకాశములు ఈ వారంలో స్పష్టంగా గోచరిస్తాయి. శత్రువులుకూడా మిత్రులవుతారు, ఘనీభవించి వదిలిన, నిస్పృహనుపొందిన కార్యవిధానము మీ విషయంలో పూర్తిగా అన్వయింపబడుతవి; స్పెక్యులేషన్ వ్యాపారం వారాంతంలో లాభించగలదు. క్రమంగా మంచి ఆరోగ్యమును పొందగలుగుతారు. ధనాదాయం అభివృద్ధికరంగా యుంటుంది. ఏ విషయంలోనైనప్పటికిన్ని సోదరులవంటివారి సలహా సంప్రదింపులు మీకు చాలవరకు లాభించగలవు. స్థిరాస్తుల పరిష్కారాల విషయంలో వాయిదా వేసుకొనడంకంటె సాధ్యమైనంత తొందరలో ముగించుకొనడం శ్రేయస్కరము. 17.18 తేదీలలో అధికారుల అనుకూల్యత:

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా): అధికప్రతికూలములనుండి, కార్యరంగమందుగల అసంతృప్తినుండి బయటపడి ప్రత్యామ్నాయమైన మార్గములగుండా పురోగమించగలుగుతారు; అయినను ఉద్యోగ వ్యాపారములందు సందిగ్ధ పరిస్థితులు ఇంకను వుండగలవు; ఈ పరిస్థితులలోనే నూతన మార్గాన్వేషణ అభ్యుదయకరంగా సాగుతుంది; స్వస్థలమునకు గాని, ఆత్మీయుల యొద్దకు గాని చేరి వారి అందరు సురక్షితంగా కాలంగడుపుదామనే యుద్దేశ్యములు శిథిలకరమౌతవి. మంచికోరకు చెబుతున్నామంటూ కొందరు మీ జీవిత విధానంలో సలహాలను చెప్పవస్తారు; ఇందుమీద మీ స్వంతనిర్ణయాలను మార్చుకొనుటకు ఏమాత్రమూ ప్రయత్నించడం క్షేమప్రదం కాదు. 18.19.21 తేదీలలో మీకుగల జటిల సమస్యల పరిష్కారములు సాధ్యమౌతవి

మకరం (ఉత్తరాషాఢ 2.3.4 పా శ్రవణం, ధనిష్ఠ 1.2 పా): కార్యరంగంలో నిరుత్సాహం ఎక్కువగా గోచరమౌతూయుంటుంది. దీనిని మీరు కొంతవరకు విశ్రాంతికి అవకాశముగా గ్రహించి ఇతరులతో సంబంధ బాంధవ్యాల అభివృద్ధి పరచుకొనడంలో దక్షులుగా యుండుటవలన ముమ్ముందు సత్ఫలితములను పొందగలుగుతారు. ఆరోగ్యంకూడా అనుకూలంగా యుండకపోవచ్చును. స్పెక్యులేషన్ వ్యాపారంలో ప్రారంభమందు కొంతవరకు అనుకూలించినా చివరకు లాభప్రదముగా యుండదు. రాజకీయ కార్యకర్తలకు ప్రస్తుతం వ్యతిరేకమైన కాలమని చెప్పితీరాలి; పెద్ద స్థానములన్నియు నిరాశాజనకములౌతవి. పేరుకు మాత్రం ఏమాత్రము భంగపాటు కలుగదు. భూములు మొదలయిన స్థిరాస్తుల పరిష్కారాలు ఒకవిధమైన నష్టంతో కొనసాగుతవి. 18.20 తేదీలలో నూతనమిత్రుల సమాగమం. విందులు మొదలైన కార్యక్రమములందు పాల్గొనడం జరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3.4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1.2.3 పా.):—బాహ్య పరిస్థితులు చికాకును కలిగించగలిగినప్పటికిన్ని ఓపికతో మౌనంగా కాలక్షేపం చేయవలసియుంటుంది; ఈ పరిస్థితులలో కష్టంగా యున్నప్పటికిన్ని ఉద్యోగ వ్యాపారములందు వారాంతము నుండి ఉత్సాహం ద్విగుణీకృతమౌతుంది మీ అభివృద్ధిని కోరేవారి అండకూడా లభిస్తుంది. పరిస్థితియున్న ధనాదాయమునకు భంగపాటు కలుగక ఒకానొకవేళ మీరు నిక్కచ్చి అభివృద్ధి అయినను కావచ్చును. కుటుంబంలో నివారి ఆరోగ్యము వారాంతంలో సరిగా యుండని కారణంచేత మనస్సు వ్యథ చెందుతుంది. ఏదైనా తాత్కాలిక కార్యాకర్షములను తప్ప అన్యత్రా జోక్యం పెట్టుకొనవద్దు. వ్యాపారములకు దిగడం కూడా అంత క్షేమప్రదంగాదు,

మీనం (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి):—కుటుంబంలో ప్రతి చిన్న విషయంలోను ఎక్కువ శ్రద్ధతీసుకొనడం చాలా అవసరంగా తోచగలదు, కొన్ని పరిస్థితులు చికాకునుకూడా కలిగించగలవు. ధన సంబంధమైన యిబ్బందులు యీ వారంలో కొంతవరకు తీరగలవు. ఉద్యోగ వ్యాపారమందు సక్రమ పరిస్థితులున్నప్పటికిన్ని నిరుత్సాహమును చెందవలసిన కారణాలుకూడా ఏర్పడియుంటవి. స్పెక్యులేషన్ వ్యాపారంలో; లాభంయుంటుంది, 17.20 తేదీలలో నూతన మిత్రులతో పరిచయం. నూతన వ్యాపార యత్నాలు. 18.19 తేదులందు ధనవ్యయము చికాకులు: యితరులతో వివాదాస్పదమైన ప్రసంగములు.

—దోనేపూడి బాస్కరమూర్తి

స్వీకారం

చిత్రరేఖ

సినిమా మాసపత్రిక. సంపాదకుడు: సి. మాధవరెడ్డి. కార్యాలయం: 42 అరండేల్ వీధి మైలాపూర్, మద్రాసు 4. సంచిక వెల 0.8.0.

జులైలో వెలువడిన ప్రారంభసంచిక మా కార్యాలయంచేరింది. గోపీచంద్, మాగాపు రాముల్, శ్రీహరిరావు, రాంషా, జాక్ మర్చంట్, హెడ్డీ లేమర్, కోమండూరి మొదలగు రచయితల వ్యాసాలతో పత్రిక ముచ్చటగావుంది. ముఖచిత్రం, మధ్యచిత్రాలు ఆకర్షణీయంగా వున్నాయి. పత్రికాప్రపంచానికి మాధవరెడ్డి కొత్తయినా, పత్రిక చక్కగా తీసుకరావడం హర్షించదగిన విషయం.

గుంటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 160 of 1951

కొప్పరపు సుబ్బారావు ... —వాది.
గుండ్లకుంట వెల్లాల సుబ్బారామయ్య వగైరా —ప్రతివాదులు.

యీ పెండింగులోని దావా 1.లో ప్రతివాదియైన సుబ్బా, మరికొన్ని బాటూరు చిన్నసుబ్బయ్య శెట్టిమైనరున్ను 1.లో ప్రతివాది వ్రాసియిచ్చియుండిన అయిదు దస్తావేజుల వగైరాలకు గాను రు 2598-12-0 లకు దావా దాఖలుచేయబడినది. సదరుదావా 1.లో ప్రతివాది హాజరగుటకు 31-8-1951 తేదీకి వాయిదా వున్నది. పై తేది పగలు 10 గం॥కు హాజరై యేమైనా ఆక్షేపణలుంటే తెల్పుకోవలసినది. లేనంతట నిన్ను యెక్సుపార్టీగా తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

—కె. ఆనందరావు—వాదివకీలు.

బందరు సబ్ కోర్టులో

S. C. 16 of 47 E. P. 193 of 50

తేమూరి వెంకటేశ్వర్లు ... —వాది.
(1) శ్రీపతి పెదపిల్లియ్య (2) యీ చినపిల్లియ్య (3) యీ రామారావు —ప్రతివాదులు.

యీ పెండింగు 2.వ ప్రతివాది పోలీసు కాని స్టేబుల్ కు డిక్రీనోటీసు ప్రతిమరణ నిమిత్తము 21-8-1951 తేదీకి వాయిదా అయియున్నది. సదరు వాయిదాకు పై కోర్టుకు 10 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనియెడల యెక్సుపార్టీ ఉత్తర్వులు ప్యాస్ కాబడును.

—కె. ఎస్. నారాయణరావు—వాదిఅడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No 37 of 51

1. కూడూరు రత్నమ్మ. 2. ఆ వెంకటకృష్ణారెడ్డి, 3. ఆ గోపాల్ రెడ్డి. —పిటీషనర్లు,

లేటు కూడూరు రమణారెడ్డికి ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఇన్సూరెన్సు C/o లిమిటెడ్ పాలసి నె 602793 క్రింద రావలసి మొత్తమున్ను పోస్టల్ సర్టిఫికెట్లు నె 081492, 081493 క్రింద రావలసి మొత్తమున్ను రాబట్టుకొనుటకు వారసు సర్టిఫికేటు యిప్పించవలసినదిగా పిటీషనర్లు యీ పెండింగు పిటీషన్ దాఖలు చేసుకొనియున్నారు. అందువిషయమై ఎవరికైనా ఆక్షేపణలువున్న యెడల 7-9-51 తేదీ పగలు $10\frac{1}{2}$ గం॥లకు నెల్లూరు డి॥ ము॥ కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల శ్రీ కోర్టువారు యెక్సుపార్టీగా తీర్మానించుదురు.

—రేల్లూరు వెంకటగోవిందరావు, పిటీషనర్లు అడ్వకేటు.

శ్రీ వాణీ బుక్ డిపో
స్టేషనరీ అండ్ బుక్ సెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.
అన్ని విధముల స్టేషనరీ సామానులు,
అన్ని రకాల పుస్తకములు దొరుకుచోటు.

కుష్ఠు — బొల్లి
వగైరా మేహ మర్మల — సెగ—సవాయి
వ్యాధులకు గ్యారంటీచికిత్స.
క్యాటలాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిస్టర్డు]
"రాష్ట్ర-రాజ్యవైద్యులు"
గోపాలపురం :: తూర్పుగోదావరి.



కొత్తఫ్యాషన్ పెండ్లిండ్లకు కావలసిన
యీ దినుసు వస్తువులు
ధరలు సరసముగా దొరుకును.
శ్రీ మహాలక్ష్మీ స్టోర్సు
పెంకటసిటీ పీపుల్సు
ట్రంకురోడ్డు * నెల్లూరు.
(మరియు)
శ్రీ వెంకటలక్ష్మీ స్టోర్సు
చిన్నబజారు* నెల్లూరు.

స్థాపితము 1920
కుష్ఠు - బొల్లి
సుఖరోగాది చికిత్సాపుణులు
కేటలాగు - ఉచితము
రెడ్డి & కో., (రిజిస్టర్డు)
గోపాలపురం—తూర్పు (గోదావరిజిల్లా).
(నరయా కలంగు.)

గనోక్యూర్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
[illegible]
వెల రు 7/- [illegible]
బొమ్మా కేశవులు,
పక్షవాత స్పెషలిస్టు - [illegible] నెల్లూరు

యోగ రత్నాకరము
ఆయుర్వేదోగ్యములకు గో ద్వారా అందరు [illegible]
ప్రతము — ద్వితీయ సంపుటము రు 13/-
[illegible]
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
[illegible]—నెల్లూరు.

జమీన్ రైతు
సంవత్సర చందా 10—0—0
అర్ధ సంవత్సర చందా 5—0—0

నెహ్రూ-టాండన్ రగడ

(మొదటి పేజీ కొరవ)

దేశం స్వాతంత్ర్యం పొందడం సహజమేకదా! అయితే యింకనూ కీర్వాయి [illegible] పని చేసింది కే వచ్చుటి.

కాంగ్రెసు కార్యవర్గ పునర్నిర్మాణం. కాంగ్రెసునుండి వెళ్లిపోయినవారిని మళ్ళీ కాంగ్రెసులోనికి తీసుకురావడానికి కృషి- ఈ రెండే నెహ్రూ రాజీనామాకు కారణాలంటారు. కిద్వాయ్, జైన్ రాజీనామాలు, తదనంతరం సంభవించిన నిమిత్త మాత్రపు సంఘటనలే.

బెంగుళూరు సమావేశం ముందునుండి ప్రచారంలోనున్న విషయాలే యివి. బెంగుళూరులోనే యీ విషమైన పరిణామం సంభవించకుండా వున్న వారికి బెంగుళూరు సమావేశం తృప్తికరంగా అనిపించింది. కిద్వాయ్, జైన రాజీనామాల ప్రకటన అనంతరం, వారు మంత్రులుగా వుండడంలో వచ్చిన అభిప్రాయభేదాల పర్యవసానమే యీ రాజీనామా అంటారు. కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ వంటివారు పత్రికా ప్రకటనలద్వారా నెహ్రూ వైఖరిని విమర్శించడం అనుచితం.

కాంగ్రెసు కార్యవర్గ పునర్నిర్మాణం అంటే నెహ్రూ దృష్టిలో ఏమిటి? గౌరవమైన కార్యవర్గ పదవినుండి తప్పించడంకే కదా తొలగించడం?—కాదు, తనతో యిష్టంలేని వారినందరను తొలగించడమే ఆయనవాదం అంటారు టాండన్ పక్ష ప్రముఖులు.

ఆయన రాజీనామాలో "కాంగ్రెసు కార్యవర్గంతో తను ఏ కాంగీకారం పొందలేకపోతూ వుండడమే కారణం" అన్నారట, ఇంతకు మించి వివరములు ఏమీలేవట.

నెహ్రూవంటి నాయకుడు—ఆయన అర్హత భారత దేశమే గాదన్నా—అయినా, వర్గాలు నడిచిన బాటన నడవక వ్యక్తిగత విశ్వాసాలకే ప్రాధాన్యం యిచ్చి, తనమాట వినలేదని రాజీనామాతో బెదిరించడం తగదు అంటారు టాండన్ వర్గీయులు.

పోతే కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ నెహ్రూను కల్పించిన రాజీనామా ఉపసంహరించుకోమన్న అభ్యర్థనను నెహ్రూ నిరాకరించారు. యీ విషమ పరిస్థితికి మార్గాంతరం ఏమిటి అనే ప్రశ్న అందరను వేధిస్తోంది.

ఈ రాజీనామాలతో సన్నిహితంగా వుంటున్న నాయకులు అఖిలభారత కాంగ్రెసు సంఘ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. టాండన్ రాజీనామా కూడా అదే. అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రత్యేక సమావేశం జరగబోతున్నది.

టాండన్ తన కార్యవర్గంతో సహా రాజీనామాలను, నెహ్రూ రాజీనామాను ఆ సమావేశం ముందు పెట్టి, ఆ సమావేశం నిర్ణయమును శిరసావహించడం-ఇదే అక్కడ జరగబోయేది.

నేడు అఖిలభారత కాంగ్రెసు సభ్యులలో ఎక్కువమంది ఒకే వర్గమునకు చెందినవారే అయినా, కాంగ్రెసు దేశవ్యాప్త సమస్యలలో ప్రధానమైన అవలంబించే బాగా స్వల్పంగా వుండవచ్చునంటారు కొందరు.

యిటు నెహ్రూను గాని అటు టాండన్ వర్గమును గాని వదిలి పెట్టుకోవడాని అంగీకరించడంతో కాంగ్రెసు చిక్కులు "ఇక్కట్లే" కోటులా విడువ బిగిపోయేదేమని తరచు చెప్పలేకున్నది.

ఈ కమిటీ ఎదుట [illegible] సమావేశం ఏదైతేని సంబంధించగలదో గ్రహించుకోవచ్చు.

ఒక వైపు నెహ్రూగారి రాజీనామా ఉపసంహరించుకోమని [illegible] నాయకత్వంలో విశ్వాస ప్రకటన చేయడం జరుగుతుంది. టాండన్ కార్యవర్గంలో కూడా విశ్వాసమును ప్రకటించడంతో నెహ్రూతో ఆలోచించి కార్యవర్గ పునర్నిర్మాణము చేయవలెనని కోరవచ్చు.

ఇదే సమాధానమార్గము.

ఈమార్గము అవలంబించకపోతే దేశము జరిగినా కాంగ్రెసు అంతర్యుద్ధమైనట్లే.

'అక్కా! అన్నం' 'బాబు!! భిక్షం'

—నెల్లూరులో భిక్షకుల ఘోష

దక్షిణాది భిక్షకుల ఘోషతో టవును ప్రతిధ్వనించిపోతున్నది. ఒక్కొక్క టవునులోనే ఏడెనిమిదివేల మందికిపైగా వున్నారు. కొద్ది శక్తిగల, ఆకాశంక్రింద కాపురం—భిక్షాటన ద్వారానిండి—అరుగులమీదనిద్ర! యిది వారి దీనస్థితి. సంఖ్య వందలలో వుండడంతో భిక్షం వేసే యిల్లాలుకూడా వుండంలేదు. వేస్తే నెల రోజులకేమిగా వాళ్ళకొక్క రోజు సరిపోతుంది. దీనితో వారిభాగోమ మరీచెప్పటకు వీలుండా వుంది. ఒక్కొక్క రోజు రాత్రి పదిగంటలప్పుడు 'జమీన్ రైతు' ఆఫీసు దగ్గర చూడండి- ఎదురుగా వుండే హోటళ్ళలో పోసే మిగిలిన పులుసు కొరకు కుక్కలలాగ కాట్లాడుకుంటారు. అరుగులపై ఒకరిపై ఒకరు పడివుంటారు!!

మొన్న జిల్లాకోర్టు ఆవరణంలో ఒక దిక్కులేని ముసలి సంవత్సరాలబిడ్డ అగుపించింది. విచారిస్తే నిర్భాగ్యులైన దక్షిణాదివారి బిడ్డని తేలింది! తల్లిదండ్రులిల వొదిలిపోయిరి!! భరించలేక వదిలేసి వెళ్ళారు. ఆబిడ్డను ఒక యానాదికుటుంబానికి అప్పగించారట.

మరొకటి చూడండి రెండు రోజులనుండి తిండిలేక ఒక పిల్లవాడు శోషపోయి 10 వేది ఉదయం దండువారివీధిలో పడివున్నాడు. ఎవరో గొంతులో గంజిపోసింతర్వాత స్పృహ వచ్చింది. వీరి సమస్య ఎంత విషమంగా పరిణమిస్తుందేది పైపాధ్యక్ష్యాలు నిజావుపరుస్తాయి. రోజులు గడిస్తే అంటువ్యాధులతో నెల్లూరు అపఖ్యాతిపాలుగావలసివస్తుంది. జిల్లా కలెక్టరు, స్థానిక నాయకులు వెంటనే దీనిపరిష్కార మార్గం ఆలోచింతురుగాక.

గుంటూరు జిల్లాబోర్డు

(మొదటిపేజీ కొరవ)

వైస్ ప్రెసిడెంటు గురవారెడ్డి యెందుకయినా మంచిదని ఒక పేచీ తీర్మానాన్ని సిద్ధంచేసివుంచారు. వెనక ఒకసారికూడా యిలానే ఒక సభ్యుని మీటింగులోనికి రానియ్యనని అయిన వాగ్దానమివ్వటం, దానిపై ఆసభ్యుడు (మంత్రి సహాయంతో) యింజంక్షన్ తెచ్చుకోవడం అంత రహస్యమేమీకాదు.

[illegible]


జిల్లా మంత్రిగారి టూర్ ప్రోగ్రాం నిర్ణయించడంలో తీవ్ర తర్జనభర్జనలు జరిగాయి, కలెక్టరు రంగు మారుస్తారని అనుకున్నారు. ఆఖరికి వేరే యిద్దరు సభ్యులనిమిత్తం యింజంక్షన్ ఇవ్వకుండా వారిని మీటింగ్ లో పాల్గొనవివ్వరాదని కోర్టు అర్థముచేసికుంటూ కోర్టువారు యింజంక్షన్ ముందుకెళ్ళే ప్రతిపాదనం వుండదని పోలీసు సిద్ధమై, వారిగానూతో మీటింగ్ లోనికి వెళ్ళి, కరణం ప్రెసిడెంటుకవ్వవలెనని పట్టుకోవడం, వాకౌట్ చేయటము జరిగింది. అందువల్ల యిక అటు బోర్డును రద్దు చేయించుటకో లేక 'పల్లె పాటి' యిన్నికయినా రద్దుచేయించుటకో ప్రయత్నాలను సిద్ధమైనారట జిల్లామంత్రివర్గీయులు.

ఈ విషయంలో మాత్రం జిల్లాలోని అందరు మంత్రివర్గీయుల మధ్య ఏకీభావం వుండదని కొందరంటున్నారు. ఇంతటివరకి ప్రతిభత్వం ప్రాసుకోంటుందని నమ్మగలమా?

జమీన్ రైతు


సంవత్సరం చందా	10—0—0
అర్థసంవత్సరచందా	5—0—0

ప్రాచీనపద్ధతుల నిష్క్రమణ - నవీనపద్ధతుల అవతరణ



ఫర్గ్యూసన్ ట్రాక్టర్ల విజయానికి ముఖ్య కారణాలు:—

(1) భూమిలోనికి చొచ్చుకొనిపోవును.
(2) బాగా లాగును.
(3) లాగుడుబండి భారమునుండి రక్షణ.
(4) హైడ్రాలిక్ మెకానిజము వలని స్థిరత్వము.
(5) యంత్రమును నడుపుచూనే అన్నియు అదుపులో పెట్టుకోవచ్చు.
(6) ఉచితార్థ శిక్షణ.
(7) అనుకూలకాలము సేవ.
(8) స్పేరుపార్టులు అన్నీ దొరుకుతాయి.
(9) త్వరితమయిన డెలివరీ.



వెల రూ 7,100/- లు.

సేల్సు - లోకల్ టాక్సులు ప్రత్యేకము.

మద్రాసులో డెలివరీ చేయబడును.

KAMANI ENGINEERING CORPORATION LTD., BALLARD ESTATE, BOMBAY

కమానీ ఇంజనీరింగు కార్పొరేషన్ లిమిటెడ్

హారిస్ మాన్షన్ — 2, కొన్నిమర్రిటు — బ్రాడ్వే — మద్రాసు-1.

K. B. Ltd., / F-4.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 120 Thousandlights St., Nellore.